# ప్రాథమిక రంగ మిషన్

# ప్రాథమిక రంగ మిషన్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "స్వర్ణాంధ్ర విజన్ 2029" లో భాగంగా 7 మిషన్‌లను నెల కొల్పబడినవి. దానిలో ప్రాథమిక రంగ మిషన్ ఒకటి. ప్రాథమిక రంగ మిషన్ గౌరవనీయులైన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిచే దివంగత మాజీ భారత రాష్ట్రపతి డా॥ ఎ.పి. జె.అబ్దుల్ కలాం గారి సమక్షంలో ది.6.10.2014 న అనంతపురం జిల్లాలోని కళ్యాణ దుర్గం పట్టణంలో ప్రారంభించబడినది. ప్రభుత్వం నెలకొల్పిన అన్ని మిషన్‌లకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అధ్యక్షులుగా సంబంధిత శాఖామాత్యులు ఉపాధ్యక్షులుగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి ప్రాథమిక రంగ మిషన్‌కు సమన్వయ కర్తగా ఉన్నారు.

- ఈ ప్రాథమిక రంగ మిషన్ లో వివిధ అభివృద్ధి సాధనాలు గుర్తించడం జరిగినది. అందులో 9 అభివృద్ధి సాధనాలు వ్యవసాయ రంగానికి సంబంధించినవి.
- అవి 1. వరి, 2. మొక్కజొన్న, 3. కంది 4. మినుము 5. పెసర 6. ప్రత్తి 7.సెనగ 8. వేరుసెనగ 9. చెఱకు పంటలు.
- అంతేకాకుండా రెండంకెల వృద్ధిని సాధించుటకు 15 ముఖ్యమైన సూచికలు (కే.పి.ఐ) లను గుర్తించటం జరిగింది. వీటి పర్యవేక్షణ ద్వారా పంటల ఉత్పత్తి మరియు ఉత్పాదకతను పెంచుటకు ప్రయత్నం జరుగుచున్నది.
- 2014 సం॥ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ రంగం వృద్ధిరేటులో స్థిరమైన పెరుగుదల నమోదవుతూ వస్తున్నది. 2014-15 సం॥లో 3.55 శాతం (భారతదేశంలో -0.2 శాతం), 2015-16 సం॥లో 7.78 శాతం (భారతదేశంలో 0.6 శాతం), 2016-17 సం॥లో 14.91 శాతం (భారతదేశంలో 6.3 శాతం) మరియు 2017-18 సం॥ 17.76 శాతం (భారతదేశంలో 3 శాతం) వృద్ధి రేటు నమోదు అయింది.
- వ్యవసాయంలో రెండంకెల వృద్ధి రేటును సాధించుటకు, ఈ క్రింద తెలుపబడిన ప్రత్యేకమైన వ్యూహాత్మకాలను అవలంబించటం జరుగుతుంది.

## ప్రత్యేక వ్యూహాత్మకాలు

- భూసార పరిరక్షణ
- భూసార పరీక్షా ఫలితాలను అనుసరించి సూక్ష్మపోషక లోపాల సవరణ
- క్రొత్త వంగడాల సాగును ప్రోత్సహించడం
- వ్యవసాయ యాంత్రీకరణను మరియు కస్టమ్ హైరింగ్ సెంటర్లను ప్రోత్సాహించుట
- 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం ద్వారా నూతన శాస్త్ర సాంకేతిక అంశాలపై మరియు వ్యవసాయ శాఖ అమలు చేయుచున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించుట
- చంద్రన్న రైతు క్షేత్రాల నిర్వహణ ద్వారా ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించడం మరియు ఉత్పాదకతను పెంచుతూ సాగు ఖర్చును తగ్గించుటకు రైతులను చైతన్య పరుచుట
- అంతర పంటల ప్రోత్సాహం
- బహుళ పంటల ప్రోత్సాహం
- సేంద్రీయ వ్యవసాయంను ప్రోత్సహించడం

- అంతర పంటగా మరియు వరి చేల గట్లమీద కంది పండించుట ద్వారా కందిపంట విస్తీర్ణాన్ని పెంచుట
- సేంద్రియ వ్యవసాయం మరియు చిరుధాన్యాల పంటల సాగుకు రైతులను సమాయత్తపరచటం
- నేల మరియు నీటి సంరక్షణా చర్యలు, ప్రత్యామ్నాయ ప్రణాళిక ద్వారా కరువు నుండి పంటలను రక్షించుట
- సాగు ధృవీకరణ పత్రాలు అందజేయుట ద్వారా కౌలు రైతులకు వ్యవస్థాగత పంట ఋణాలు అందుబాటు మరియు ఇతర సదుపాయాలు.

## అవలంబించిన పద్ధతులు

1) నీటి ముంపును తట్టుకొనే వరి రకాలను వేయుట ద్వారా 3 లక్షల ఎకరాలలో 20-25 శాతం ఉత్పాదకతను పెంచడం జరిగినది.

2) ఎద పద్ధతి ద్వారా వరి విత్తడం వలన 5-10 శాతం ఉత్పాదకతను పెంచి మరియు 10 శాతం ఖర్చు తగ్గించడం జరిగినది.

3) భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం, సూక్ష్మ పోషకాలను 100 శాతం సబ్సిడీ మీద అందించటం వలన ఉత్పాదకత పెంచటం జరిగినది.

4) నీటి పారుదల శాఖ సమన్వయంతో డెల్టా ప్రాంతంలో వారబందీపై నీటి సరఫరాను తప్పని సరిగ అమలు చేయడం జరిగినది.

5) నీటి పారుదల శాఖ సహకారంతో వార బందీ విధానంలో నీటి తడులు ఇవ్వటం వలన గోదావరి డెల్టాలో 2 లక్షల ఎకరాల వేసవి అపరాల సాగు చేయటం జరిగింది. అదే విధంగా కృష్ణా డెల్టాలో కూడా రెండవ పంటగా అపరాలు / మొక్కజొన్న / జొన్న మరియు వీలును బట్టి మూడవ పంటగా అపరాల సాగును చేపట్టడానికి వీలు ఉంటుంది.

6) అంతర పంటగా కంది సాగు చేయడం, వరి మరియు వాణిజ్యపంటల గట్లపై కందిసాగును ప్రోత్సహించడం

7) సమీకృత వ్యవసాయం - వరి + అపరాలు+ పండ్లు + కూరగాయలు + చేపల పెంపకంను పొందుపరచి సమీకృత వ్యవసాయం ద్వారా రైతులకు అధిక ఆదాయం లభిస్తుంది. (రూ. 40,000 - 50,000/- హెక్టారుకు)